## నేడు కీసరగుట్ట జాతర కోఆర్డినేషన్ సమావేశం

కీసర,మార్చి 3: కీసరగుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 4న కీసరగుట్టలో జాతర కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ నాగ లింగంశర్మ తెలిపారు. ఉదయం 11 గంటలకు కీసరగుట్టలోని కల్యాణ మండపంలో కలెక్టర్ గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సమావేశంలో జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు హాజరవుతారన్నారు.

## ఉప్పల్ ఉమెన్ పీఎస్ సీఐగా రమేశ్

ఉప్పల్, మార్చి 3: ఉప్పల్ మహిళా పోలీస్‌స్టేషన్ సీఐగా రమేశ్ రామినేని నియమితులయ్యారు. ఆదివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన మంజుల నల్లగొండకు బదిలీపై వెళ్లారు. సీఐడీ విభాగంలో పనిచేస్తున్న రమేశ్‌ను ఇక్కడ నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల రక్షణ, హక్కుల కోసం పనిచేస్తామని తెలిపారు. ప్రజల కోసం పని చేస్తూ, ప్రజల సంరక్షణకు తోడ్పాటు అందిస్తామన్నారు.

## తైబజార్ వేలం రూ. 3.23లక్షలు

కీసర, మార్చి 3: కీసరగుట్ట మహా శివరాత్రి సందర్భంగా కీసరగుట్ట తైబజార్ వేలం రూ.3.24లక్షలకు కీసరగుట్ట ఆలయ ధర్మకర్త రాగుల రమేశ్ ముదిరాజ్ దక్కించుకున్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన వైద్య సిబ్బంది
- పాల్గొన్న ఎమ్మెల్యేలు రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి



నాచారంలో చిన్నారికి పోలియోచుక్కలు వేస్తున్న వైద్యసిబ్బంది

మల్కాజిగిరి, మార్చి 3: పోలియో వాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఐదేళ్ల చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రపంచ పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం అల్వాల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, అల్వాల్, మల్కాజిగిరి సర్కిళ్ల పరిధిలోని కేంద్రాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో నుంచి పూర్తి రక్షణ శక్తి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు ప్రసన్న, కవిత, మంజుల, నాయకులు పరమేశ్, సయ్యద్ మోసిన్, రమేశ్, లక్ష్మణ్‌యాదవ్, వీఎన్ రాజు, మల్లేశ్, జావేద్, అరుణ్, సులోచన పాల్గొన్నారు.

- **నేరేడ్‌మెట్:** నేరేడ్‌మెట్, గౌతంనగర్ డివిజన్‌లలోని బస్తీ దవాఖానలో పోలియో చుక్క ల కార్యక్రమానికి కార్పొరేటర్లు మీనా ఉపేందర్‌రెడ్డి, సునీతరాముయాదవ్ హాజరై పోలియో చుక్కలు వేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రాధా, బీఆర్‌ఎస్ నేతలు పాల్గొన్నారు.



అల్వాల్ సర్కిల్ వెంకటాపురంలోని పీహెచ్‌సీలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



ఉప్పల్ పీహెచ్‌సీలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

- **ఉప్పల్/రామంతాపూర్ :** పోలియోరహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భం గా పలువురు చిన్నారులకు ఎమ్మెల్యే పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్, ఏఎంఒహెచ్ డా. సౌందర్యలత, సూపర్‌వైజర్‌ప్రకాశ్, నేతలు ప్రవీణ్, బాలకృష్ణ, కిశోర్ పాల్గొన్నారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది పోలియోచుక్కల కేంద్రాలను పరిశీలించి, పోలియో చుక్కలు వేశారు.
- రామంతాపూర్‌లోని వివేక్‌నగర్ విఘ్నేశ్వరఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు డాక్టర్ బీవీచారి, డాక్టర్ మంజువాణి, జానకి విఘ్నేశ్వర ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్ , తదితరులు పాల్గొన్నారు.
- వెంకట్‌రెడ్డినగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,గోకలేనగర్,తదితరప్రాంతాల్లో కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీశ్ ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ మంజుల,నాయకులు ఎల్లాచారి,సోమయ్య గౌడ్,రంగ,రవి పాల్గొన్నారు.
- **మల్లాపూర్:** పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం మల్లాపూర్ డివిజన్ అంబేద్కర్ భవనంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి. డాక్టర్ మాధవి, తదితరులు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.
- మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో పోలియో చుక్కలు కార్పొరేటర్ జె. ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి వేశారు.
- **మేడ్చల్ జోన్ బృందం:** నియోజకవర్గ వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఐదేండ్లలోపు పిల్లలకు వైద్య, ఆరోగ్య శాఖ వైద్యులు, సిబ్బంది పోలియో చుక్కలను వేశారు. నియోజకవర్గంలోని మేడ్చల్, శామీర్‌పేట, ఘట్‌కేసర్, కీసర, మూ డుచింతపల్లి మండలాలతో పాటు ఏడు మున్సిపాలిటీలు, మూ డు కార్పొరేషన్‌లలో పల్స్ పోలియోను నిర్వహించారు. మేడ్చల్ మండలంలోని గ్రామాలు, మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల్లో 13,044 మంది చిన్నారులను గుర్తించగా, 12,373 మంది పోలియో చుక్కలను వేశారు. మొత్తం ఐదు రూట్లలో 57 కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే ఒక మొబైల్ రూట్‌టీంను ఏర్పాటు చేశా రు. వైద్యాధికారుల డాక్టర్ శైలజ, డాక్టర్ లావణ్య, యూ పీ హెచ్‌సీ కీర్తనా దీప్తి, డాక్టర్ రీతూ, సీహెచ్‌వో మహల, ఫార్మాసిస్టు రాజు, డీఈవో భాస్కర్, సిబ్బంది ఉన్నారు.
- **కాప్రా:** కాప్రాడివిజన్ గాంధీనగర్‌లో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని కార్పొరేటర్ స్వర్ణ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్నకుమారి, ఎంపీహెచ్‌ఏ ప్రేమలత, గాంధీనగర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రామంతాపూర్: గోఖలేగనగర్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ చేతన



కాప్రా: గాంధీనగర్‌లో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ స్వర్ణరాజు, పాల్గొన్న స్థానికులు



మేడ్చల్: పోలియో చుక్కలను వేస్తున్న కౌన్సిలర్ ఉమానాగరాజు



బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో పల్స్‌పోలియోలో పాల్గొన్న మేయర్ బుచ్చిరెడ్డి,సిబ్బంది



నేరేడ్‌మెట్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ మీన



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, తదితరులు

## పోచమ్మ ఆలయంలో పూజలు

రామంతాపూర్,మార్చి 3 :హబ్సిగూడ డివిజన్, రాంరెడ్డినగర్‌లో నూతనంగా నిర్మించిన పోచమ్మ అమ్మవారి దేవాలయంలో ఆదివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రతినిధులు అయనను సన్మానించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ బీవీచారి, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, నరేందర్‌రాజు, శ్రీకాంత్‌గౌడ్, కైలాస్‌తిగౌడ్, ఆలయ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## రేణుక, ఎల్లమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్ఠ

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 3 : నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సూర్య ఎన్‌క్లేవ్‌లోని శ్రీకంఠ మహేశ్వర స్వామి ఆలయంలో రేణుక, ఎల్లమ్మ దేవి విగ్రహాల ప్రతిష్ఠ, కంఠ మహేశ్వర స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, విగ్రహాలను ప్రతిష్ఠించారు. విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొన్నారు. ఆయనకు నిర్వాహకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో నిర్వాహకులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



మేడ్చల్ యూపీహెచ్‌సీలో పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారులు, కౌన్సిలర్ మణికంఠ



చర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కలు వేస్తున్న సిబ్బంది

## వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు

మల్కాజిగిరి, మార్చి 3: టెంపుల్ అల్వాల్‌లోని శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శ్రీమత్ గీతా జ్ఞాన యజ్ఞం, శ్రీమత్ భగవత కథా సప్తాహం పూజలు నిర్వహించారు. ఈ నెల 7వరకు ఈ పూజలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, రఘురాం శర్మ, పెద్ది రమేశ్, డోలి రమేశ్, పరమేశ్, మల్లేశ్, బ్రహ్మచారి, పద్మచారి, వెంకటేశ్వర్లు, గంగాధర్ రావు, శివ, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



అల్వాల్‌లోని శ్రీబాలాజీ ఆలయంలో ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే మర్రి, భక్తులు

## ఆలయ ప్రతిష్టను దెబ్బ తీయొద్దు ..



మాట్లాడుతున్న ఆలయ చైర్మన్ నర్సింహారెడ్డి

రామంతాపూర్, మార్చి 3: రామంతాపూర్, ఇందిరానగర్‌లోని శ్రీరమాసహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో లింగ ప్రతిష్ఠ విషయంలో కొందరు రాద్ధాంతం చేయడం తగదని ఆలయ చైర్మన్ కోట్ల నర్సింహారెడ్డి , పలువురు స్థానికులు స్పష్టం చేశారు. ఆదివారం ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆలయ ప్రాంగణంలో నాగదేవత ఇతర విగ్రహాల తోపాటు ఎప్పుడో ప్రతిష్ఠ చేసిన శివలింగాలు శిథిలం కావడంతో గణేశ్ అనే భక్తుడు సొంత ఖర్చులతో కాశీ నుండి తెచ్చిన పవిత్రమైన శివలింగాన్ని ఆగమ శాస్త్రానికి అనుగుణంగా శాస్త్రోక్తంగా ప్రతిష్ఠ చేయడం జరిగిందన్నారు. అయితే.. కొందరు ఆలయ పరిరక్షణ పేరిట గందరగోళం సృష్టించి భక్తుల మనోభావాలను దెబ్బ తీస్తున్నారన్నారు. ఆలయ అభివృద్ధి కి సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బాబ్జి, సంజీవ్‌గౌడ్, సతీశ్, రఘు, నాథ్ గౌడ్, సాయి, శ్యామ్‌రావ్, శివ పాల్గొన్నారు.

## అ'పూర్వ'సమ్మేళనం



కీసరగుట్ట గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థులు

కీసర, మార్చి 3: కీసరగుట్ట గురుకుల పాఠశాలలో 1998-1999 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో నాటి, నేటి ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను సత్కరించారు. బెంచీలు, టేబుల్స్, టీచర్స్ చైర్స్ సుమారు 20 సెట్లు, 600 ఎగ్జామ్ ప్యాడ్స్‌ను పూర్వ విద్యార్థులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కీసరగుట్ట ప్రిన్సిపాల్ అంజన్నరెడ్డి, అప్పటి ఉపాధ్యాయులు కె. నాగేశ్వర్‌రావు, పి. నర్సింహచారి, మురళీధర్, భీష్మాచారి, లక్ష్మణచారి, శివరాంరెడ్డి, సుబ్బారావు, వసంత, రవీందర్‌రెడ్డి, సుమతి, అప్పటి ప్రిన్సిపాల్ సీవీవీ ప్రసాద్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాలనీవాసుల చేయూత



బాధిత కుటుంబసభ్యులకు సహాయం అందజేస్తున్న కాలనీ ప్రతినిధులు, కాలనీవాసులు

బోడుప్పల్,మార్చి3: గుండెపోటుతో అకాల మరణం చెందిన ఓ కుటుంబానికి కాలనీ వాసులు అండగా నిలిచి ఉదారతను చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే.. బోడుప్పల్ నగర పాలక సంస్థ 5వ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ కాలనీవాసులు కోటగిరి సత్యందర్‌గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించారు. కాగా కాలనీవాసులు ఆదివారం అశోర్‌నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన సత్యందర్‌గౌడ్ సంతాప సభలో రూ.25వేల చెక్కును వారి కుటుంబసభ్యులకు అందజేసి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఎలంధర్‌రెడ్డి, మోడెంపల్లి శ్రీనన్న, అంజివర్ధన్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, సతీష్‌రెడ్డి, పురుషోత్తమ్‌రెడ్డి, చంద్రశేఖర్, రవితేజ, సతీష్‌కుమార్, ప్రవీణ్‌గౌడ్, కాలనీవాసులు ఉన్నారు.

## ఘట్‌కేసర్ సీఐగా సైదులు బాధ్యతల స్వీకరణ

ఘట్‌కేసర్,మార్చి3 : ఘట్‌కేసర్ సీఐగా సైదులు ఆదివారం బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన సీఐ గోవర్ధనగిరి గద్వాల జిల్లాకు బదిలీపై వెళ్లగా.. నగరంలోని మధురానగర్ పీఎస్ నుంచి సైదులు ఇక్కడికి బదిలీపై వచ్చారు.

## వ్యక్తి అదృశ్యం..



రవి(ఫైల్)

జవహర్‌నగర్, మార్చి 3: భార్యతో గొడవ పడి భర్త అదృశ్యమయ్యా డు. ఈఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్‌వో నాగరాజ్ కథనం ప్రకారం...జవహర్‌నగర్ బాలాజీనగర్, వెంకటేశ్వరకాలనీలో కేతావత్ రవి దంపతులు.. ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్నారు. ఈ నెల 2న భార్యాభర్తల మధ్య గొ డవ జరుగా.. రవి ఇంట్లో నుంచి బ యటకు వెళ్లి తిరిగి రాలేదు. పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేపట్టారు.

## ఆస్తిపన్నుల సమస్యలు పరిష్కరించుకోండి..

ఉప్పల్,మార్చి3: ఆస్తిపన్నుల సమస్యలు పరిష్కరించుకోవాలని ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు కోరారు. ఆస్తిపన్నులు సకాలంలో చెల్లించి, అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ మేరకు ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో ఆస్తిపన్నుల పరిష్కార వేదిక కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆస్తిపన్నుల సమస్యలపై ఫిర్యాదులు అందజేశారు.సర్కిల్ పరిధిలో ఆరు ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఏఎంసీ శ్రీనివాస్‌రావు, అధికారులు, పాల్గొన్నారు.

## శ్రీ సాయి శివనగర్ కాలనీ అధ్యక్షుడిగా శ్రీనివాస్



మల్లాపూర్, మార్చి 3 : కాప్రా డివిజన్, శ్రీ సాయి శివనగర్ కాలనీ అధ్యక్షుడిగా ఉష్కమల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా టీఎస్ పవన్‌కుమార్, కోశాధికారిగా అశోక్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడు తూ.. తనపై నమ్మకంతో కాలనీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన కాలనీవాసులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రతి నిధులు , అధికారుల సహకారంతో కాలనీ అభివృద్ధికిఅభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# పారిశ్రామిక వస్తు ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తి

**పారిశ్రామికవేత్తల సంఘం అధ్యక్షుడు డాక్టర్ గోవింద్‌రెడ్డి**

చర్లపల్లి, మార్చి 3: చర్లపల్లి పారిశ్రామికవేత్తల అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న పారిశ్రామిక ఉత్పత్తుల వస్తు ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తి చేశామని చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం అధ్యక్షుడు డాక్టర్ గోవింద్‌రెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం(సీఐఏ) భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చర్లపల్లి పారిశ్రామికవాడనే కాకుండా ఇతర పారిశ్రామికవాడల్లో ఉత్పత్తి చేస్తున్న వస్తువులను ప్రదర్శనలో ప్రదర్శించనున్నారని, సోలార్, హేవీ మిషనరీ, ఫ్యాబ్రికేషన్, ఫార్మా అండ్ కెమికల్, ఫర్నిచర్, ఎలక్ట్రికల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ వస్తువులు, టెలి కమ్యూనికేషన్ వస్తువులతో పాటు పలు ఉత్పత్తులకు సంబంధించి వస్తువులు, దేశ, విదేశాలకు ఎగుమతి, దిగుమతి చేస్తున్న వస్తువులు ప్రదర్శనలో ఉంటాయని తెలిపారు. చర్లపల్లి, ఉప్పల్, నాచారం, పాశమైలారం, జీడిమెట్ల, బాలానగర్ పారిశ్రామికవాడలకు చెందిన పారిశ్రామికవేత్తలు వస్తువులను ప్రదర్శనలో ప్రదర్శించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరత్నం, మోహన్, మూర్తి, ఎస్ఆర్‌సీ రెడ్డి, గంగాధర్‌బాబు, వినోద్‌కుమార్, దత్తు, రమేశ్, కృష్ణ, రాము, ఆర్ఎల్ ఎన్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ గోవింద్‌రెడ్డి, పారిశ్రామికవేత్తలు

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



చర్లపల్లి: జమ్మిగడ్డ బీజేఆర్‌నగర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు

చర్లపల్లి, మార్చి 3 : అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని, ఆయన ఆశయ సాధన కోసం అన్ని వర్గాల వారు కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధి తాడూరి గగన్‌కుమార్, ఏఎస్‌రావునగర్ బీఆర్‌ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, మహిళా అధ్యక్షురాలు శిరీషారెడ్డి, బీజేఆర్ కాలనీ అధ్యక్షుడు రహీంలు పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ బీజేఆర్‌నగర్ కాలనీలో 92వ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం జ్యోతిరావుపూలే, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు నర్సింహాచారి, దయానంద్, రవినాయక్, నగేశ్, కొండల్, జాషువా రాములు, సత్తమ్మ, నవీన్, విజయ్‌కుమార్, వేణుతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

### కీసరలో....

కీసర, మార్చి 3: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు జ్ఞానమాలను సమర్పించారు. మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గత 110 వారాల నుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో చినింగని బాల్‌రాజ్ అంబేద్కర్‌కు జ్ఞానమాలను సమర్పించారు. ఆయనను మండల అంబేద్కర్ సంఘం శాలువతో సత్కరించి.. అంబేద్కర్ చిత్ర పటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నేతలు బక్కని కుమార్, వేణుగోపాల్, శ్యామ్, కంచెమీద శ్రీనివాస్‌తో పాటు పలు గ్రామాలకు చెందిన నేతలు పాల్గొన్నారు.

## సత్యసాయి కాలనీ అసోసియేషన్ కార్యవర్గం

ఘట్‌కేసర్, మార్చి 3 : పోచారం మున్సిపాలిటీ సత్యసాయి కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడిగా కృష్ణాగౌడ్, సెక్రటరిగా అశోక్ చక్రవర్తిలు ఎన్నికైయ్యారు. ఆదివారం కాలనీ అసోసియేషన్‌కు ఎన్నికలు నిర్వహించగా.. వారు గెలుపొందారు. ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థులు మాట్లాడుతూ, కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

## విరగబూసిన 'టబెబుయా ఆరియా'

మేడ్చల్, మార్చి 3: శిశిరం పోయి వసంత రుతువు వచ్చేసింది.. ప్రకృతి పరవశించిపోతుంది..పల్లెలతో పాటు పట్టణాలు కూడా శోభాయమానంగా మారాయి. చెట్లు విరగబూసిన పూలతో వరుసగా నిలబడి ముసి ముసిగా నవ్వుతున్నట్టు కన్పిస్తూ కనువిందు చేస్తున్నాయి. మేడ్చల్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో హరితహారంలో భాగంగా రోడ్ల పక్కన నాటిన టబెబుయా ఆరియా చెట్లకు విరబూసిన ప్రకాశవంతమైన పసుపు రంగుపూలు ప్రకృతి ప్రియులకు స్వాగతం పలుకుతూ చూపు తిప్పుకోకుండా చేస్తున్నాయి. బిగ్నోనియాసి మొక్కల కుటుంబానికి చెందిన టబెబుయా ఆరియా అందం మనస్సును దోచేస్తుంది. ఆ దారి వెంట వెళ్లే వారు ఆగి పసుపు రంగు పూల సోయగాన్ని అస్వాదిస్తున్నారు. సాధారణంగా కరేబియన్ ట్రంపెట్ ట్రీ, సిల్వర్ ట్రంపెట్ ట్రీ, ఎల్లో టబెబుయాగా పిలిచే ఈ చెట్టుకు మార్చి-ఏప్రిల్ మధ్య కాలంలో పుష్పిస్తాయి. ఫలాలు కాస్తాయి.





## స్నేహితుడి పిల్లలకు ఆర్థిక సాయం

ఘట్‌కేసర్,మార్చి3 : మృతి చెందిన క్లాస్‌మేట్ కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సాయ చేశారు. ఘట్‌కేసర్ మండలం, ఎదులాబాద్ గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2004-2005 బ్యాచ్ పదో తరగతి చదివిన స్వప్న, ఆమె భర్త ఇద్దరు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉండగా.. వారికి స్వప్న క్లాస్‌మెట్స్ ముందుకొచ్చి ఒక్కొక్కరి పేరుపై రూ.50,000ల చొప్పున బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి గామస్తుల సమక్షంలో ఆదివారం చెక్కులను అందజేశారు.



ఆర్థిక సాయం చెక్కులను అందజేస్తున్న క్లాస్‌మెట్స్

**PUBLIC NOTICE**

The general public notice hereby informed that my client C.SURESH KUMAR S/o. C.VEERABHADRA RAO, H.No: 26-138, SARADA NAGAR, SAFILGUDA, MALKAJGIRI-500047 is intending to purchase the below mentioned schedule of property. The property owner is Sri NARENDAR SINGH S/o. MOHAL SINGH, AGED 34 YEARS, OCC: BUSINESS, R/o. 15 STAFF ROAD, VEHAB NAGAR, SEC' BAD-500003. If anybody is having any applications, claim, interest, dispute for the above intended sale transaction, he/she/they may contact the undersigned with the documentary proof substantiating his/her/their objections/claims/ details of disputes within 15 days from the date of this publication failing which, my client will proceed to complete the sale transaction with the above owner as if there are no third party claims/objections/disputes in respect of the schedule property and thereafter no claims/objections/ disputes will not be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Plot no:57 & 58, admeasuring 400 Sq Yards or 334.45 Sq Meters, in Survey Nos: 286 and 287, situated at RAMPALLY Village, Under Nagaram Municipality, Keesara Mandal, Medchal Malkajgiri District, under S.R.O Keesara and bounded as follows: NORTH: PLOT NO: 59, SOUTH: PLOT NO: 56, EAST: PLOT NOS: 70 & 71, WEST: 25' WIDE ROAD.

Sd/- **V.SESHAGIRI RAO** B.A., LL.B
ADVOCATE
H.No: 11-13-282, ROAD No:7, ALKAPURI COLONY, KOTHAPET, HYDERABAD -102.
CELL :9848520524

**PUBLIC NOTICE**

The general public notice hereby informed that my client C.SURESH KUMAR S/o. C.VEERABHADRA RAO, H.No: 26-138, SARADA NAGAR, SAFILGUDA, MALKAJGIRI-500047 is intending to purchase the below mentioned schedule of property. The property owner is Sri POREDDY NARSIHMA REDDY S/o. P.CHANDRA REDDY, AGE:51, OCC: BUSINESS, R/o. PLOT No: 50, MANIKANTA NAGAR, BODUPPAL, NIN COLONY. If anybody is having any applications, claim, interest, dispute for the above intended sale transaction, he/she/they may contact the undersigned with the documentary proof substantiating his/her/ their objections/ claims/ details of disputes within 15 days from the date of this publication failing which, my client will proceed to complete the sale transaction with the above owner as if there are no third party claims/ objections/ disputes in respect of the schedule property and thereafter no claims/ objections/ disputes will not be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Plot no:59 & 60, admeasuring 400 Sq Yards or 334.45 Sq Meters, in Survey Nos: 286 and 287, situated at RAMPALLY Village, Under Nagaram Municipality, Keesara Mandal, Medchal-Malkajgiri District, under S.R.O Keesara and bounded as follows: NORTH: PLOT NO:61, SOUTH : PLOT NO:58, EAST: PLOT NOS :69 & 70, WEST :25' WIDE ROAD.

Sd/- **V.SESHAGIRI RAO** B.A., LL.B
ADVOCATE
H.No: 11-13-282, ROAD No:7, ALKAPURI COLONY, KOTHAPET, HYDERABAD -102.
CELL :9848520524